


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
# ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 299 | ఆదివారం 8 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 299 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 8 SUNDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

# 2047 విజన్ ఏ విధంగా ఉండాలనే విధంగా చర్యలు తీసుకోబోతున్నాం: ముఖ్యమంత్రి

**ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన తల్లిదండ్రులు విద్యార్థుల ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తాం**

**విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి:విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలి**






రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 07: భారతదేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం సువర్ణ అక్షరాల్లో లికించదగ్గ రోజని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకేరోజు 45వేల పాఠశాలల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో దాదాపు 1 కోటి 20 లక్షల మంది తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రభుత్వం

2వ పేజీలో

## టీడీపీలో చేరుతున్నా: వాసిరెడ్డి పద్మ

అమరావతి: ఏపీ మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె సంచలన ప్రకటన చేశారు. మరో వారం రోజుల్లో తాను టీడీపీలో చేరుతున్నానని చెప్పారు. విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిని ఈరోజు వాసిరెడ్డి పద్మ కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. వాస్తవానికి ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పొందినప్పటి నుంచే ఆ పార్టీకి వాసిరెడ్డి పద్మ దూరంగా ఉంటూ వచ్చారు. ఆ తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ పై ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కార్యకర్తలను జగన్ పట్టించుకోలేదని... గుడ్ బుక్ పేరుతో కార్యకర్తలను మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తున్నారని ఆమె మండిపడ్డారు. పార్టీని నడిపించడంలో, పాలన చేయడంలో జగన్ కు బాధ్యత లేదని విమర్శించారు.

## జగన్ తో పాటు అదానీని కూడా అరెస్ట్ చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా?: షర్మిల



అమరావతి: ఏపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల విమర్శలు గుప్పించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం సిట్ వేయడం సంతోషకరమైన విషయమని ప్రశంసించిన షర్మిల... వైసీపీ హయాంలో సోలార్ విద్యుత్ ఒప్పందాలలో జరిగిన రూ. 1,750 కోట్ల ముడుపులపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ... అదానీ అక్రమ ఒప్పందాలపై ఎందుకు పెట్టడం లేదని అడిగారు. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా? అని ప్రశ్నించారు. సీఎం జగన్ లంచాలు తీసుకున్నారని అమెరికా దర్యాప్తు సంస్థలు నివేదిక ఇచ్చాయని... నిజాలను నిగ్గు తేల్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. ఈ అంశంపై మౌనం వహిస్తున్నారని... విచారణ చేయకుండా ఉంటున్నారని విమర్శించారు. జగన్ తో పాటు అదానీని కూడా అరెస్ట్ చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? అని ప్రశ్నించారు. సెకీతో కుదుర్చుకున్న ఒప్పందాల్లో భారీ అవినీతి ఉందని టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపిం చిందని... పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారనిఆనాడు మీరు అనలేదా? అని ప్రశ్నించారు. గుజరాత్ లో రూ. 1.99కి దొరికే సౌర విద్యుత్ ను గత ప్రభుత్వం రూ. 2.49కి ఎలా కొనుగోలు చేసిందంటూ టీడీపీ ఉద్యమాలు చేసిందని గుర్తుచేశారు. ఈ డీల్ ను రద్దు చేయాలని కోరుతూ ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో హైకోర్టులో కేసు కూడా వేయించారని షర్మిల అన్నారు. అదానీకి జగన్ అమ్ముడుపోయారని... దీనిపై విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. ముడుపుల వ్యవహారంపై ఫాస్ట్ ట్రాక్ విచారణ జరిపించాలని... సోలార్ పవర్ డీల్ ను వెంటనే రద్దు చేయాలని కోరారు.

# రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం: నారా లోకేష్

- **మెగా డిఎస్సీ ద్వారా ఆరునెలల్లో టీచర్ పోస్టుల భర్తీ**
- **చంద్రబాబు ఆలోచనలతో ఏపి మోడల్ విద్యావ్యవస్థ**
- **విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలపై పాఠాలు...**






రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 07: అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తాం. ఈ క్రమంలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని మంత్రి లోకేష్ అన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో భాగంగా బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మిమ్మల్ని చూసిన తరువాత నాకు నా స్కూల్ డేస్ గుర్తు వచ్చాయి. చిన్నప్పుడు మా స్కూల్ లో పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ జరిగితే మా అమ్మ వచ్చేవారు. మా నాన్న అప్పటికే రాష్ట్రానికి టీచర్ కాబట్టి నా స్కూల్ కి రావడానికి ఆయనకి టైం ఉండేది కాదు. పిల్లల్లో నాకు దేవుడు కనిపిస్తాడు. పిల్లలంతా నా కొడుకు దేవాన్ష్ లాగే అనిపిస్తారు. మా వాడు హైదరాబాద్ నేను అమరావతి. వాడితో ఆడుకోవడం కూడా కుదరడం లేదు. ఎంత ఒత్తిడిలో ఉన్నా...ఎన్ని పనులు ఉన్నా..పిల్లలు కనిపిస్తే నేను ఆగిపోతాను. సరదాగా కాసేపు వాళ్లతో ఆడుకుంటాను. పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం. ఏ వృత్తి చేపట్టిన వారైనా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. జాతిపిత మహాత్మాగాంధీజీ చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని మా ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నాం.

**మెగా పిటిఎం ద్వారా బలమైన బంధం** మెగా పిటిఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బంధం బలపడుతుంది. ఒక వ్యవస్థ బాగుపడాలంటే...అందులో అందరూ భాగస్వామ్యం అవ్వాలి. విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని సీఎం గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు, సూచనలతో బడి భవిష్యత్తు కోసం చదివే పిల్లలు-వారి తల్లిదండ్రులు, చదువు చెప్పే ఉపాధ్యాయులు-గైడ్ చేసే హెడ్మాస్టర్లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకేరోజున పండగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నాం.

2వ పేజీలో

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నియంత్రృత్వానికి చెంపపెట్టు!

ప్రజావ్యతిరేకత పెల్లుబికినప్పుడు పాలకులు దాని మూలాలను వీక్షించి, సమస్యలను పరిష్కరించటంపై దృష్టి పెట్టటం ప్రజాస్వామికం. అందుకు భిన్నంగా అసహనం పెంచుకొని, నియంతృత్వ ధోరణులకు కోరలు తొడగటం అప్రజాస్వామికం. దాదాపు రెండేళ్లుగా గొంతెత్తుతున్న ప్రజా నిరసనలను, ప్రతిపక్షాల ఘోషను పట్టించుకోని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యేల్ అహంకారపూరిత వైఖరి ఇప్పుడు అతడి పదవికే ఎసరు పెడుతోంది. మంగళవారం సాయంత్రం అతడు ఆకస్మికంగా తీసుకున్న సైనిక పాలన నిర్ణయంపై దేశ ప్రజలు దిగ్భ్రాంతికి గురై, లక్షలాదిగా వీధుల్లోకి వచ్చారు. తక్షణం ఆ నిరంకుశ ప్రకటనను ఉపసంహరించుకోవాలని గళమెత్తారు. సైనిక దళాల అవరోధాలను అధిగమించి, పార్లమెంటు సభ్యులు రాత్రంతా సభలో చర్చించి, ఆ నియంతృత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటేశారు. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రటిక్ పార్టీ, ఇంకో నాలుగు చిన్న పక్షాలతో పాటు అధికారిక పార్టీకి చెందిన 18 మంది సభ్యులూ అధ్యక్షుడి ప్రకటనకు వ్యతిరేకించారు. దీంతో, కేవలం ఆరు గంటల వ్యవధిలోనే దక్షిణ కొరియా సైనిక పాలన కోరల నుంచి బయటపడింది.

1953 నుంచి అమెరికా చెప్పుచేతల్లో నడుస్తున్న దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ శుష్కించుకుపోతోంది. పెరిగిన ధరవరలకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. పరస్పర రక్షణ ఒప్పందం పేరుతో అమెరికా సైనిక దళాలు 70 ఏళ్ల నుంచి దక్షిణ కొరియాలో తిష్ట వేసుక్కూర్చొన్నాయి. దాంతోపాటు అమెరికా ఆర్థిక విధానాలకు అనుగుణంగానే దక్షిణ కొరియా నడుస్తోంది. అమెరికా సైన్యంతోనూ, సహకారంతోనూ తమ దేశం గొప్పగా రాణిస్తున్నట్టు దక్షిణ కొరియా పాలక పక్షాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. దీనికి భిన్నంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతూ వస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు యూన్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మరింత క్షీణించాయి. 2022లో 0.8 శాతం ఓట్ల స్వల్ప తేడాతో అధ్యక్షుడిగా ఎన్నికైన యూన్ రెండేళ్లు తిరక్కముందే ప్రజామోదాన్ని కోల్పోయాడు. 2024 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అతడి పీపుల్స్ పవర్ పార్టీ 300 స్థానాలకు గానూ 114 స్థానాలను మాత్రమే పొందింది. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రటిక్ పార్టీ 156 స్థానాలు సాధించింది. అప్పటినుంచి పార్లమెంటులో అధ్యక్షుడి వైఫల్యాలపై నిలదీయడం పెరిగింది. పార్లమెంటు బయటా ఉద్యోగ, కార్మిక ఉద్యమాలు ఊపందుకున్నాయి. వైద్య రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జూనియర్ డాక్టర్లు గత ఫిబ్రవరిలో సమ్మె బాట పట్టారు. తక్షణం సమ్మె విరమించి విధుల్లో చేరకపోతే- 18 వేల పౌన్ల జరిమానా, మూడేళ్ల జైలుశిక్ష విధిస్తామంటూ ప్రభుత్వం హుకుం జారీ చేసింది. ప్రజాసమస్యలపై అధ్యక్షుడి స్పందనకు ఇదొక ఉదాహరణ మాత్రమే! అన్ని రంగాల ఆందోళనలూ, అభ్యర్థనల పట్లా ఇదే నిరంకుశ వైఖరి కొనసాగింది. నిత్యావసరాల ధరలు నాలుగైదు రెట్లు పెరిగినా ఎలాంటి ఉపశమన చర్యలూ చేపట్టలేదు. ఉల్లి ధరలు భారీగా పెరిగి, ఏప్రిల్ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఒక ప్రచారాస్త్రంగా మారింది. అధిక ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే- యూన్ అమెరికాను సంతృప్తపరచటానికి 30 వేల కోట్ల డాలర్ల వ్యయంతో కూడిన అంతరిక్ష సైనికీకరణ ప్రాజెక్టును చేపట్టాడు. దీనిపై ప్రజల్లో, కార్మికుల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి.ఈ నేపథ్యంలో పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. సంక్షేమ రంగానికి భారీగా నిధుల కోత పెట్టిన ఈ పద్దును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని స్పష్టం చేశాయి. దీంతో, అధ్యక్షుడు నిరాధారమైన నిందలు మోపాడు. ప్రతిపక్షాలు ఉత్తర కొరియాతో జత కట్టి, దేశద్రోహానికి పాల్పడుతున్నా యంటూ ఎదురుదాడికి దిగాడు. సైనిక పాలన విధించి, ప్రజాస్వామ్యం పీక నులమాలని చూశాడు. ప్రజలూ, ప్రజాప్రతినిధులూ వెంటనే స్పందించి, ఆ నియంతృత్వాన్ని తిప్పికొట్టారు. ఎలాంటి నిబంధనలూ పాటించకుండా ఏకపక్షంగా సైనిక పాలన అస్త్రాన్ని ప్రయోగించిన అధ్యక్షుడు యూన్‌పై ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. మరోవైపు యూన్ వెంటనే రాజీనామా చేయాలని, లేకుంటే దేశవ్యాప్త సమ్మె చేపడతామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ప్రజాభీష్టాన్ని పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలకు పోతే- ఎలాంటి గతి పడుతుందో యూన్ ఒక ఉదాహరణగా నిలవబోతున్నాడు!

# 2047 విజన్ ఏ విధంగా ఉండాలనే విధంగా చర్యలు తీసుకోబోతున్నాం: ముఖ్యమంత్రి






(మొదటి పేజీ తరువాయి)

కలిసి విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు నాంది పలకడం శుభ పరిణామంఅని ఆయన అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రభుత్వం కలిసి పని చేస్తే అద్భుతమైన లక్ష్యాలను సాధించవచ్చునని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన తల్లిదండ్రులు విద్యార్థుల ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మనిషి పుట్టిన నాటినుండి చనిపోయే వరకు కూడా నిరంతరం విద్యార్థి అని, నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులందరికీ తెలియజేయాలన్నారు. చిన్నప్పుడు విద్యను నేర్పించిన గురువులను మర్చిపోలేమని ప్రతి ఒక్కరూ గుర్తించు కుంటారని ఆయన అన్నారు. తాను ఇప్పటికీ చిన్నప్పుడు విద్య నేర్పించిన గురువులను మర్చిపోలేదని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులు భవిష్యత్తును తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలని తీర్చిద్దాలని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రం హైదరాబాదు ను విజన్ 2020 లక్ష్యంతో అభివృద్ధి చేసి చూపించామన్నారు. ఇప్పుడు 2047 విజన్ ఏ విధంగా ఉండాల నేది చర్యలు తీసుకోబో తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన అన్నారు. బాగా చదువుకుంటే సంపదను సృష్టించవచ్చునని ఆయన అన్నారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ కార్డులు , ప్రోగ్రెస్ కార్డులను , విద్యార్థుల హాజరు వివరాలను ఫోన్ల ద్వారా సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలను నిరంతరం గమనిస్తూ ఉండాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. తెలియని వ్యక్తులకు సెల్ఫోన్ ద్వారా సందేశాలు పంపడం అశ్లీల దృశ్యాలు చూడడం ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. సాంకేతికతన ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని ఆయన విద్యార్థులకు సూచించారు. గంజాయిని కొంతమంది ఇంట్లోనే సాగు చేయడం దౌర్భాగ్యం అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు భారతదేశంలో కుటుంబంలో పిల్లల కోసం పనిచేస్తారని అదే ఇతర జపాన్ అమెరికాలాంటి దేశాలలో ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత పిల్లలు సంపాదించుకొని చదువుకోవాలన్నారు. మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు. మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అని పెద్దలను గౌరవిస్తామన్నారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు ఆనందంగా చదువుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని దానివల్ల మానసిక దృఢత్వం శారీరక దృఢత్వం కలుగుతుందని ఆయన చెప్పారు. విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన చెప్పారు. గతంలో 11 డిఎస్సీలు నిర్వహించి 1.50 లక్షల మందికి టీచర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఆయన చెప్పారు. రాబోయే సంవత్సరంలో డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల పోస్టు లను భర్తీ చేస్తామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన చెప్పారు. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి భవనాలను పూర్తి చేస్తామని ఆయన అన్నారు. పాఠశాలలో డిజిటల్ లైబ్రరీలను, డిజిటల్ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని సందర్భంగా ఆయన చెప్పారు. వచ్చే సంవత్సరం జూన్ పాఠశాల ప్రారంభ నాటికి అన్ని



రకాల పనులు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి పిల్లల మీద ఆధారపడి ఉందని ఆయన అన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అవసరమైన డిజిటల్ లైబ్రరీకి నిధులు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం అందున మొదటిగా బాపట్లలో ఏర్పాటు చేయడంచాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడానికి అనేక సంస్కరణలు చేపడుతున్నారని ఆయన అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. బాపట్ల మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు ఎస్.కె జాను 9వ తరగతి విద్యార్థి మాట్లాడుతూ తమ పాఠశాలలో కంప్యూటర్ల ల్యాబ్ కావాలని కోరింది. ఈ సందర్భంగా 10వ తరగతి చెందిన డి. సంతోష్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆడుకోవడానికి క్రీడా కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. 10వ తరగతి చెందిన విద్యార్థి కె.అఖిల్ తల్లి ఝాన్సీ ముఖ్యమంత్రితో మాట్లాడుతూ నా కుమారుడు 10వ తరగతి చదువుతున్నాడని, 10వ తరగతి తరువాత ఏమి చేయాలో తమకు తెలియటం లేదని ముఖ్యమంత్రి తెలియజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆమె కుమారుడు అఖిల్ ను పిలిచి మీ తల్లిదండ్రులు ఎప్పుడైనా నీతో మాట్లాడారా నీవు వారితో మాట్లాడావా అది ప్రశ్నిస్తూనే.. నువ్వేమి కావాలని అనుకుంటున్నావు అని ముఖ్యమంత్రి అడిగారు. పోలీసును కావాలనుకుంటునని అఖిల్ ముఖ్యమంత్రికి తెలియజేశారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ పోలీసు ఎందుకు కావాలను కుంటున్నావని ప్రశ్నించారు. అందుకు సమాధానంగా అఖిల్ సమాజ సేవ కోసం పని చేయాలనుకుంటున్నారని తెలియజేశారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ హేమామాలిని మాట్లాడుతూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 7 సంవత్సరాల క్రితం తరగతి గదుల నిర్మాణ పనులను ప్రారంభించి వదిలి వేశారని చెప్పారు. వాటిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని ఆమె త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ ప్రచురించిన మనబడి మాసపత్రికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సర్వ శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం: నారా లోకేష్



(మొదటి పేజీ తరువాయి)

**మన పేరెంట్ - టీచర్ మీటింగ్ ఒక చరిత్ర** :పేరెంట్-టీచర్ మీటింగులు అన్ని చోట్లా జరుగుతాయి..కానీ మన పేరెంట్-టీచర్ మీటింగ్ ఒక రికార్డు. రాష్ట్రమంతా ఒకేసారి వేలాది స్కూళ్లలో, లక్షలాది విద్యార్థులు-టీచర్లు-తల్లిదండ్రులు సమావేశం కావడం ఒక చరిత్ర. రాష్ట్ర వ్యాప్తంగా 45094 ప్రభుత్వ, మరియు ఎయిడెడ్ పాఠశాలలలో ఒకేసారి నిర్వహిస్తున్నాం. ఇందులో 35 లక్షల మంది విద్యార్థులు, 71 లక్షల తల్లిదండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సమావేశాలతో బడితో తల్లితండ్రులకు ఆత్మీయ బంధంఏర్పడు తుంది.విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. ఈ సమావేశం ద్వారా పాఠశాలల సమస్యలు తెలుస్తాయి. పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలుస్తుంది. విద్యార్థులకు హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందిస్తున్నాం.హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో కొన్ని టెస్టులు చేసి ఆ రిపోర్ట్ కూడా పొందుపరుస్తున్నాం. దీని వల్ల విద్యార్థుల ఆరోగ్యం ఎలా ఉందో తల్లిదండ్రులు, టీచర్లకు తెలుస్తుంది. పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవడానికి దీనిద్వారా ఆస్కారమేర్పడుతుంది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నాపై పెట్టారు. విద్యాశాఖ అంటే ఎన్నో సవాళ్లతో కూడినది...అయినా ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహిస్తున్నాను. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాం.

**మా ప్రభుత్వానికి రంగుల పిచ్చి లేదు**

చంద్రబాబు గారి నేతృత్వంలోని మా ప్రభుత్వానికి రంగులు - ఫోటోల పిచ్చి లేదు. నేను మంత్రి అయిన వెంటనే ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసాను. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నాను. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకొని వెళ్లకూడదు అని స్ట్రిక్ట్ గా చెప్పాను. విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నాం. 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ. 944 కోట్లతో ఉచితంగా“సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్”పంపిణీ చేశాం. “డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం”క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నాం.



**బోధనేతర పనిభారాన్ని తొలగించాం** :ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెప్పాలి, మరుగుదొడ్లు, భోజనం ఫోటోలు తీయడం వారి బాధ్యత కాదు. దీనిపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. రాష్ట్రంలో టీచర్లు చదువు మాత్రమే చెప్పాలి ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం. పిల్లలను పిడుగులను తయారు చేసే బాధ్యత నాది. కేజీ టూ పీజీ కరికులం మారుస్తున్నాం. చదువు తో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం. మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలి. ముందు సమాజం లో మార్పు రావాలి. కొందరు చేతికి గాజులు వేసుకున్నావా అని మాట్లాడతారు, అమ్మాయి లా ఏడవకు అని అంటారు. ఈ మాటలు విన్న ప్రతి సారి నాకు బాధ వేస్తుంది. ఇవన్నీ పోవాలి. ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక పాఠ్యాంశాలు తీసుకొస్తాం. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వర రావు గారిని నియమించాం. వారి డైరెక్షన్ లో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తాం. లైఫ్ స్కిల్స్, సివిక్ అవేర్నెస్, ఆటలు, పాటలు నేర్పించాలని నిర్ణయం తీసుకున్నాం.

**మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి**: విద్యార్థులు చదువుతో పాటు అన్ని విషయాల్లో నంబర్ 1 గా ఉండాలి అనేది మన లక్ష్యం. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చెయ్యబోతున్నాం. స్టూడెంట్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టిపెట్టాం. అన్ని స్కూల్స్ లో టేబుల్స్ , లీక్ ప్రూఫ్ క్లాస్ రూమ్స్, త్రాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వం లా అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోము. విద్యాశాఖలో ఏ నిర్ణయం తీసుకున్నా.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంఘాలతో చర్చించి మాత్రమే తీసుకుంటున్నాం. డ్రగ్స్, గంజాయి కి ఎడిక్ట్ అవ్వడం వలన ఒక తరం నాశనం అయ్యే ప్రమాదం ఉంది. అందుకే డ్రగ్స్ పై యుద్ధం చేస్తున్నాం. ఇందుకోసం క్యాబినెట్ సబ్ కమిటీ, టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. ప్రైవేట్ స్కూల్స్ టీచర్ల కంటే ప్రభుత్వ పాఠశాలల టీచర్లు బాగా పాఠాలు చెబుతారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడం నా బాధ్యత. సిఎం ఆదేశాల మేరకు రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తాం, ప్రభుత్వ పాఠశాలలను 4స్టార్ రేటింగ్ కు తీసుకురావాలన్న సిఎం ఆదేశాలను పాటిస్తాం. మిషన్ మోడ్ లో కార్యక్రమం చేపడుతున్నాం. ఇందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం అవసరం. విద్యార్థులు, తల్లితండ్రులు, టీచర్లే నా



బ్రాండ్ అంబాసిడర్లు. దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛందసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అంతా కలిసి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాల్సిందిగా మంత్రి నారా లోకేష్ కోరారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏపీ మోడల్ స్కూల్ లో ఘనంగా మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం

లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం డిసెంబర్ 7 : లక్కిరెడ్డిపల్లె మండలం స్థానిక ఏపీ మోడల్ పాఠశాలలో తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల సమావేశం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే. శివశంకర్ రెడ్డి మరియు మోడల్ స్కూల్ చైర్మన్ మనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చక్రె నాయక్ మాట్లాడుతూ పిల్లల సన్మార్గంలో పెంచడం గురువుల తర్వాత తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనది అని తెలిపారు. పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు,మానవతీయ విలువలు పెంపొందించి మంచి పౌరులుగా తీర్చే బాధ్యత తల్లిదండ్రులది అన్నారు.మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెద్దపీట వేసిందని ప్రభుత్వ పాఠశాలను సైతం కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఏర్పాటు చేసిందని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోని, కలలు సహకారం చేసుకోవాలని విద్యార్థులు ధరలవాట్లకు లోను కాకుండా, మంచి విద్యాబుద్ధులు అలవర్చుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలన్నారు. ఇంటిదగ్గర పిల్లలు ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పిల్లలు ఏం చేస్తున్నారు, వారి ప్రవర్తన గమనిస్తూ,పిల్లలకు తగు సూచనలు సలహాలు ఇచ్చి మాదిక ద్రవ్యాలకు, ఆన్లైన్ బెట్టింగ్లకు, మొదలగు దురలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులుదే అని అప్పుడే పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ





కార్యక్రమంలో ఎంపీడీఓ రెడ్డయ్య,సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రబాబు తో పాటు మండల అధికారులు, మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బందితోపాటు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్యన్ వేదాంత్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్న మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం డిసెంబర్7: బి ఎర్రగుడి గ్రామంలో మాజీ ఏపీ ఐసీసీ చైర్మన్ తోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారి మనవడు ఆర్యన్ వేదాంత రెడ్డి మొదటి జన్మదిన వేడుకలో మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు ఆర్యన్ వేదాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి తో పాటు మండల యువ నాయకుడు యనుముల మధున మోహన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులుపాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ భాష




రామసముద్రం డిసెంబర్ 7 రాయల్ జర్నలిజం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ భాష హాజరయ్యారు. కేసిపల్లి హై స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, ఆదర్శ పాఠశాల, రామసముద్రం జిల్లా పరిషత్ పాఠశాల,మట్లవారిపల్లి హై స్కూల్, చెంపకూర్ హై స్కూల్ మండలం మండల నాయకులు పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఎంతో అట్టహాసంగా నవీన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కూల్లో ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి స్కూల్ చైర్మన్ బాలాజీ, కృష్ణప్ప మొదలగు చైర్మన్ ల ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయడం కొరకు మంత్రివర్యులు నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా శ్రీకారం చుట్టడం జరిగిందని, ఆయన యొక్క ఆలోచన విధానంతో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతుం దన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టి కృషితో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆయన పిలుపునిచ్చారు.అదేవిధంగా ఎంపీడీవో భాను ప్రసాద్ మండలంలోని పలు మెగా పేరెంట్స్ డే కార్యక్రమాలకు హాజరు కావడం జరిగింది. దిగువపేటలో ఈస్ట్ పాఠశాలలో చైర్మన్ చముక్ చావలి, వైస్ చైర్మన్ రెడ్డమ్మ ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయురాలు హేమల,ఘనంగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజ స్వామి, చిన్న స్వామి, కృష్ణంరాజు,మాజీ జెడ్పిటిసి శివశంక ర్,పెద్దిరెడ్డి వెంకటరమణ,రూపేష్ రెడ్డి, చొక్కాడ్లపల్లి రమణ, అల్తాఫ్ భాష,చాంద్ భాష,వహీద్, నాగరాజా, ఉలపాడు శ్రీనివాసులు, వడ్డెర సంఘం అధ్యక్షుడు రెడ్డప్ప, వాళ్లప్ప ,ఎంపీడీవో భాను ప్రకాష్, ఎంఈఓ హేమలత, ఆంజనేయులు, ఎలక్ట్రిక్ ఏ ఈ మస్తాన్ వల్లి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ స్వామి నాయక్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు వాళ్ల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష కృషి

రాయల్ జర్నలిజం రాయచోటి, డిసెంబర్ 7:-రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు ఆంధ్ర ప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. ప్రపంచ 65వ దివ్యాంగుల వారోత్సవాలు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్ అధ్యక్షతన జరిగాయి.విభిన్న ప్రతిభావంతుల కు బెడ్ షీట్స్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష కృషి చేస్తుందని రాబోయే రోజులలో విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్స్, కృత్రిమ పరికరాలు వంటివి పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం విభిన్న




ప్రతిభావంతులకు అన్ని రంగాలలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తోందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని మంత్రివర్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, అర్చన విద్యాసంస్థల డైరెక్టర్ మదన్మోహన్ రెడ్డి, సుగవాసి విద్యాధర కృష్ణదేవరా యలు, కె.వి నాయుడు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు, దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుధీర్ కుమార్, లంబాడా నాయకులు శంకర్ నాయక్ లయన్స్ క్లబ్ నాయకులు అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ దుర్గాలమ్మ ఆలయం



రామసముద్రం డిసెంబర్ 6 రాయల్ జర్నలిజం.మండల కేంద్రంలోని దుర్గలమ్మ ఆలయం నందు వైభవంగా దీపారాధన నిర్వహించారు. మహిళలు ఉపవాసాలతో భక్తి శ్రద్ధలతో ఆలయం వద్ద దీపాలు పెట్టారు. శ్రీ దుర్గాలమ్మ కి ఉదయం అభిషేకాలు నిర్వహించి విశేషాలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయం వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులతో ఆలయావరణం కిటకిటలాడింది.



# వలసపల్లెలో కేంద్రీయ విద్యాలయం మంజూరు కావటానికి కారణం..



రామసముద్రం.డిసెంబర్ 6 రాయల్ జర్నలిజం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 8 కేంద్రీయ విశ్వవిద్యాలయాలను మంజూరు చేసింది. ఇందులో భాగంగా మదనపల్లి సమీపంలోని వలసపల్లి వద్ద కేంద్రీయ విద్యాలయం మంజూరు చేస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.వలసపల్లెలో కేంద్రీయ విద్యాలయంను ఏర్పాటు చేయాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గత ఆరేళ్లగా విశేషంగా కృషి చేశారు. ప్యానల్ స్పీకర్ హెూదాలో కేంద్రీయ విద్యాలయం మదనపల్లి ప్రాంతంలో మంజూరు చేయాలని ప్రధానమంత్రి,కేంద్ర మంత్రుల దృష్టికి ఎంపీ మిథున్ రెడ్డి తీసుకెళ్లారు. ఎట్టకేలకు వలసపల్లి వద్ద కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసేలా క్యాబినెట్ ఆమోదం తెలపడంతో వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీ మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వలసపల్లి వద్ద కేంద్రీయ విద్యాలయాన్ని నిర్మించే ప్రాంతంలో పర్యటించారు. వైయస్ఆర్సిపి యువనాయకులు వలసపల్లి నాగరాజ రెడ్డి



ఆధ్వర్యంలో మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం,మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా కిరణ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,నిసార్ అహ్మద్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండే మదనపల్లి ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉందని చెప్పారు. విద్యా కేంద్రంగా దిన దినాభివృద్ధి చెందుతున్న మదనపల్లెను మరింత అభివృద్ధి చేయాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ముందుకు రావడం జరిగింది అన్నారు. ఈయన కృషి, పట్టుదల వల్లే మదనపల్లికి కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీ మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దండు కరుణాకర్ రెడ్డి, మదనపల్లి ఎంపీపీ వెలుగు చంద్ర



రెడ్డమ్మ, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా, రఫీ, కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొండా నగేష్,జన్నే సుబ్బానాయుడు,సురేంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తుషార్ డూడి ని అభినందించిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

## పటిష్ట భద్రత నడుమ ప్రశాంత వాతావరణంలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ముగిసింది పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ...



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 07: సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి విచ్చేసినారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుం డా జిల్లా ఎస్పీ ప్రణాళిక బద్దంగా తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలను తీసుకున్న జిల్లా ఎస్పీని ఐజి అబినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నిమి త్తము పటిష్టమైన ముందస్తు ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రణాళిక బద్ధం గా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్ధ వంతంగా విధులు నిర్వహించడం వల్ల ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముఖ్యమంత్రి జిల్లా పర్యటన పటిష్ట భద్రత నడుమ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. హెలిప్యాడ్ వద్ద, కాన్వాయ్ వెళ్ళు మార్గంలో, ట్రాఫిక్ పాయింట్ లలో, సభ నిర్వహించే ప్రదేశంలో, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ నిబద్దతతో విధులు నిర్వహించారన్నారు. జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంత వాతావరణంలో విజయంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



# ఏపీ మోడల్ స్కూల్‌లో ఘనంగా మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం




లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం డిసెంబర్ 7 : లక్కిరెడ్డిపల్లె మండలం స్థానిక ఏపీ మోడల్ పాఠశాలలో తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల సమావేశం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే. శివశంకర్ రెడ్డి మరియు మోడల్ స్కూల్ చైర్మన్ మనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చక్రె నాయక్ మాట్లాడుతూ పిల్లల సన్మార్గంలో పెంచడం గురువుల తర్వాత తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనది అని తెలిపారు. పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు,మానవతీయ విలువలు పెంపొందించి మంచి పౌరులుగా తీర్చే బాధ్యత తల్లిదండ్రులది అన్నారు.మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెద్దపీట వేసిందని ప్రభుత్వ పాఠశాలను సైతం కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఏర్పాటు చేసిందని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోని, కలలు సహకారం చేసుకోవాలని విద్యార్థులు ధరలవాట్లకు లోను కాకుండా, మంచి విద్యాబుద్ధులు అలవర్చుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలన్నారు. ఇంటిదగ్గర పిల్లలు ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పిల్లలు ఏం చేస్తున్నారు, వారి ప్రవర్తన గమనిస్తూ,పిల్లలకు తగు సూచనలు సలహాలు ఇచ్చి మాదిక ద్రవ్యాలకు, ఆన్లైన్ బెట్టింగ్లకు, మొదలగు దురలవాట్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులుదే అని అప్పుడే పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రెడ్డయ్య,సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రబాబు తో పాటు మండల అధికారులు, మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బందితోపాటు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# విద్యార్థుల విద్యా బోధనలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు నిరంతరపర్యవేక్షణ ఉంటే వారు విద్యలో ఎంతగానో రాణిస్తారు



మునసునూరు,రాయల్ జర్నలిజం డిసెంబర్ 7: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు దాతల ఆర్థిక సహాయం విలువ కట్టలేనిదని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు శనివారంమ ుసునూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ హైస్కూలు నందు ఏర్పాటు చేసిన పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన దేవినేని వరప్రసాదు ఆర్థిక సహాయం రూ,15 లక్షలతో నిర్మించిన వంట శాల డైనింగ్ హాల్, వాలీ బాల్ కోర్టులను మంత్రి ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పట్ల ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లి దండ్రులకు మధ్య నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని చెప్పారు. 3నెలల పంట కోసం అనేక రోజులు ఇంటికి రెప్పలా కాపాడుకుంటూ , ప్రతిరోజు పొలాన్ని పర్యటిస్తూ ఉంటామో, అదేవిధంగా పిల్లల నూరేళ్ల భవిష్యత్ కోసం పర్యవేక్షణకు రోజువారి సమయాన్ని కేటాయించాలని తల్లిదండ్రులను కోరిన మంత్రి కోరారు. గతంలో పెద్దలు సలహాలు, సలహాలు నిరంతర పర్యవేక్షణలో విద్యార్థులు అటు ఉపాధ్యాయులు ఉండేవారమని, దీని ద్వారా విద్యార్థులకు భయము, భక్తి పెద్దల పట్ల గౌరవము ఉండేదని తెలిపారు. పూర్వం పెద్దల నిరంతర పరిరక్షణ పిల్లలతో ఎక్కువ సమయం గడపడంతో పిల్లలకు మంచి క్రమశిక్షణతో పాటు మంచి విద్యా బుద్ధులు కూడా అలవర్చు కొనేవారని తెలియజేసారు. ఈ నాటి ఆధునిక సమాజంలో తల్లిదండ్రులు ఎవరకి వారు బిజీ జీవితం గడుపుత తమ పిల్లలతో సమయం కేటాయించలేకపోవడం తో పిల్లలు చెడు వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్తుని నష్టపోతున్నారని ఎద్దేవ చేశారు . తల్లిదండ్రులు వారి పిల్లలకు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ కూడా నేర్పాలని చెప్పారు. ప్రపంచంలో గొప్ప వ్యక్తులు అంతా అబ్దుల్ కలామ్, అంబేద్కర్,రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంజనీర్లు , కలెక్టర్లు, వీరంతా ప్రభుత్వ పాఠశాలలో చదివే గొప్పవారయ్యరని గుర్తు చేశారు. క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నతమైన ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడి వారి జీవితాన్ని సుఖమయం చేసుకుంటారని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్స్ తో నాణ్యమైన విద్యను చెప్పించడం జరుగుతుందని ఉన్నారు ఉపాధ్యాయులు నిబద్ధతతో ,అంకిత భావంతో పిల్లలకు అర్థం అయ్యేలా విద్యా బోధనలు అందిస్తే వారు ప్రైవేటు పాఠశాల విద్యార్థుల కంటే ప్రథమ స్థానంలో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా మన తీసుకొనే ఆహారం మన అలవాట్లు కూడా మన భవిష్యత్ జీవితంపై ప్రభావం చూపుతాయని మంచి ఆహారం నియమాలు, పరిశుభ్రమైన వాతావరణం కలిగి ఉంటే తద్వారా విద్యార్థి మంచి విద్యను అభ్యసిస్తాడని అట్టి పరిస్థితులు మనం విద్యార్థులకు కల్పించాలన్నారు మంత్రి వెల్లడించారు. అలాంటి క్రమశిక్షణ తో కూడిన విద్యార్థులు ప్రపంచాన్ని జయిస్తారన్నారు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంకిత భావంతో కొంత సమయం కేటాయించి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తే ప్రైవేట్ స్కూల్స్కు దీటుగా మన ప్రభుత్వ పాఠశాలల ఉంటాయని మంత్రి తెలిపారు గతంలో నేను మంత్రిగా పని చేసినప్పుడు పదవ తరగతి పరీక్షల్లో పూర్తిగా ప్రభుత్వ పాఠశాల టెక్స్ బుక్స్ నుండి ప్రశ్నలు ఇస్తే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 77 శాతం ఉత్తీర్ణత సాధిస్తే ప్రవేట్ విద్యా సంస్థలలో విద్యార్థులు 50 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని అది మన ప్రభుత్వ పాఠశాల గొప్పతనం అని గుర్తు చేశారు . రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని, విద్యా ప్రమాణాలు మెరుగుకు అనేక చర్యలు చేపడుతుందని ఉన్నారు. ఉచితంగా అందిస్తున్న విద్యాను తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యాబోధన నేర్పించాలని మంత్రి కోరారు .పెద్ద పాఠశాలలో పిల్లలను చదివించి ఆర్థికంగా చితికి పోతున్నారని అన్నారు క్రమ శిక్షణతో కూడిన ప్రభుత్వ పాఠశాల విద్య ఎంతో మంచిదని దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరారు ఉపాధ్యాయులు సక్రమంగా చదువు చెప్పి గ్రామాల్లో పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు మనకు సహాయం చేసిన వారిని కూడ మనం ఎన్నడూ మరువకూడదని ఇంత పెద్ద సువిశాల పాఠశాల కు నిర్మాణానికి కారకులైన డి, వరప్రసాదు కునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న అని మంత్రి అన్నారు. పెద్దలు తల్లి దండ్రులు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు నిరంతర పర్యవేక్షణ ఉండాలనే గొప్ప ఉద్దేశంతో గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమం రూపొందించారని దీనికి ప్రతీ విద్యార్థి యొక్క తల్లి దండ్రులు తప్పని సరిగా హాజరై మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని కోరారు.కార్యక్రమం అనంతరం పాఠశాల నిర్మాణ దాతలైన దేవినేని వరప్రసాదును ఘనంగా సన్మానించిన మంత్రి అనంతరం పదవ తరగతి విద్యార్థులతో కొద్దిచేపు ముచ్చడించి వారి విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ప్రధాన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ,గ్రామ పెద్దలు నాయకులు కూటమి నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# విద్యార్థుల భవిష్యత్తు కోసం మెగా పేరెంట్స్ , టీచర్స్ సమావేశాలు ఏర్పాటు చేయటం హర్షణీయం...



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 07: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ లోని నల్లమోతువారిపాలెం మరియు కొత్త నందాయపాలెం గ్రామాలలో జరిగిన మెగా పేరెంట్స్ %డ% టీచర్స్ సమావేశాలలో ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు. ముందుగా మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ సందర్భంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో పేరెంట్స్ కి పెట్టిన ఆటల పోటీలను మరియు ముగ్గుల పోటీలను ఎంపీటీసీ తాండ్ర తిలకించారు. స్కూల్ పిల్లలతో ను మరియు తల్లితండ్రుల తో ను ముచ్చటించి పాఠశాలలో విద్యా బోధనా విధానం, మధ్యాహ్న భోజన పథకం అమలు పై ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తారు అనే తల్లితండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పిల్లలకు సులభతరమైన పద్ధతిలో మంచి విద్యను అందించటానికి ఉపాధ్యాయులు పాటుపడాలి అని ఆయన అన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న సదుపాయాలను విద్యార్దులు



సద్వినియోగం చేసుకుంటూ తమ బంగారు భవిష్యత్తు కు పునాదులు వేసుకోవాలి అని సూచించారు. అనంతరం ఆటల పోటీలను మరియు ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరచిన తల్లితండ్రులకు మరియు విద్యార్దులకు ఎంపీటీసీ చేతులమీదుగా బహుమతుల ప్రదానం చేశారు. తల్లితండ్రులతో చర్చించి పలు సమస్యలకు సూచనలు సలహాలను తెలియ జేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామాల పెద్దలు, తల్లితండ్రులు మరియు విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.



# కాకినాడ పోర్టులో కార్మికులకు, వ్యాపారులకు భరోసా కల్పించాలి: మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి



కాకినాడ, డిసెంబర్ 7: కాకినాడ పోర్టులో కార్మికులకు భరోసా కల్పించిన అవసరం ఉందని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పార్టీకి సమావేశంలో పోర్టు భవిష్యత్తుపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతసిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ఎమ్మెల్యేగా గెలిచి ఆరు నెలలు అవుతున్నా కాకినాడలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోగా తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కాకినాడ పోర్టులోని రేషన్ బియ్యం అక్రమ రవాణాలో తన పేరును ప్రస్తావించి పోర్టు కార్మికులకు, వ్యాపారులకు తీరం నష్టం తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ద్వారంపూడి మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో అత్యంత అవినీతి ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి మాత్రమేనని ద్వారంపూడి విమర్శించారు. ప్రతి చోట కమిషన్ తీసుకుంటూ అందరి వ్యాపారస్తులు దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న కొండబాబు అవినీతి చేస్తూ తనపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా చేసిన సమయంలో పోర్టులో రాష్ట్రంలోనే మిగతా అన్నిటికంటే లాభాల బాటలో నడిపించి పోర్టు కార్మికులకు మంచి పని దొరికే విధంగా చేసి చేసినట్లు చెప్పారు. ఎగుమతి దిగుమతి దారులకు అన్ని సదుపాయాలతో ఏర్పాట్లు చేశామని అందువల్ల కాకినాడ పోర్టు దేశంలో అగ్రభాగంలో ఉందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తనపై ఉన్న వ్యక్తిగత ద్వేషంతో కాకినాడ పోర్టు ప్రతిష్టను ప్రపంచంలోనే అత్యంత అవినీతి పూర్తిగా చూపించడం తనకు చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమిలో ఉన్న నేతలు గమనించి కొండబాబు అవినీతిని అరికట్టి కాకినాడ పోర్టుని ముందంజలో ఉంచాలనే తన కోరికని ద్వారంపూడి అన్నారు. కాకినాడలో వనమాడి చేస్తున్న అవినీతిని వివరాలను పవన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. టిడిఆర్ బాండ్ల విషయంలో జారీ చేసిన విషయంలో అన్ని నిబంధనలను అనుసరించే వాటిని ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో కాకినాడ వైసీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్ నల్లబిల్లి సుజాత, సంగాని నందం, మళ్ల కిషోర్, దాసుపాల్గొన్నారు.

# శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవం



సీతానగరం (రాయల్ జర్నలిజం )మండలం ముగ్గళ్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమా కొమరేశ్వరస్వామి వారి దేవస్థానం లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బత్తుల వెంకటలక్ష్మి ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# పేరెంట్స్ మీటింగ్..

సీతానగరం (రాయల్ జర్నలిజం) మండల కేంద్రమైన సీతానగరంలోని స్థానిక శ్రీమతి పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమం లో 130 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం. వీరభద్ర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు వలవల రాజా, కుచర్ల చంటి పాల్గొన్నారు. దాతలు పువ్వాడ కృష్ణ, రాపాక శివ పాల్గొన్నారు. వినుత్నంగా పేరెంట్స్ లో



పురుషులు కు టాగ్ అఫ్ వార్, మహిళల కు మ్యూజికల్ చైర్ నిర్వహించి బహుమతులు అందించారు. విద్యార్థులు కోలాటం, సంస్కృతిక, కార్యక్రమాలు డాన్సులు నిర్వహించారు.అనంతరం పేరెంట్స్, అతిథులు అందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సతీష్ బాబు, ఎస్ఎంసీ చైర్మన్ పి. భువనేశ్వరి, వైస్ చైర్మన్ పద్మ, పీడీలు సింహాద్రి, శంకర్ రావు, ఉపాధ్యాయులు ముస్తఫా, శ్రీనివాస్, తమ్మయ్య, బ్రహ్మాజీ, సూర్య కుమారి, సరళ, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా సుబ్రమణ్యేశ్వర షష్టి..



సీతానగరం (రాయల్ జర్నలిజం ) సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ముగ్గుల గ్రామంలో వెలిసిన శ్రీ ఉమా లింగేశ్వర స్వామి వల్లి దేవస్థానం సుబ్రహ్మణ్యస్వామి వారిని పలువురు నాయకులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే అలాగే ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ కుమారుడు పెందుర్తి అభిరామ్. బిజెపి పార్టీ రాజానగరం నియోజవర్గం ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, అలాగే సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి పులివెందుల వీరబాబు స్వామివారిని సందర్శించి పేద ప్రజలు స్వీకరించారు అలాగే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సతీసమేతంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం (రాయల్ జర్నలిజం)సతీసమేతంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా. శనివారం ఆలయ ప్రధాన అర్చకులతో పాటు వేద పండితుల మంత్రోచ్ఛారణ ల నడుమ సుబ్రహ్మణ్యశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం నిర్వహించారు.. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం సందర్భంగా రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీ సమేతంగా కోరుకొండ రోడ్డు వద్ద కొలువైఉన్న శ్రీ వల్లి దేవ సమేత సుబ్రహ్మణ్య సుబ్రహ్మణ్యస్వామి కోరుకొండ రోడ్డులోని సుబ్రహ్మణ్యే శ్వర స్వామి ఆలయ ధర్మకర్త ఇసుక పల్లి సుబ్రహ్మణ్యం అలాగే ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులకు సాధర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ సుబ్రహ్మణ్య షష్టి రోజున స్వామి వారిని దర్శించుకుంటే సర్వాభిష్టాలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మక మన్నారు.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కరుణకటాక్షాలతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,మనసారా కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఆ కంటైనర్‌లో డ్రగ్స్ లేవని తేల్చిన సీబీఐ.. 8 నెలల తర్వాత ట్విస్ట్



అమరావతి :విశాఖపట్నం వచ్చిన ఒక కంటైనర్ విషయంలో మిస్టరీ వీడింది. డ్రై ఈస్ట్‌తో పాటు డ్రగ్స్ కొకైన్ ఉన్నాయనే అనుమానాలు రావడంతో సీజ్ చేశఆరు. కంటైనర్ నుంచి సేకరించిన డ్రై ఈస్ట్ నమూనాలను సెంట్రల్ నార్కోటిక్ డ్రగ్స్ లేబొరేటరీకి పంపించారు. అయితే అందులో ఎటువంటి మత్తు పదార్థాలు(డ్రగ్స్) లేవని నివేదిక వచ్చింది. అదే వివరాలను విశాఖపట్నం మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో సమర్పించి.. కేసును మూసేయాలని సీబీఐ అధికారులు కోరారు. కోర్టు ఆమోదం తెలపడంతో ఆ కంటైనర్‌ను సంబంధిత సంస్థకు ఇచ్చేయాలని కస్టమ్స్ అధికారులకు 10 రోజుల క్రితం లేఖ రాశారు. ఈ మేరకు సదరు సంస్థకు సమాచారం ఇచ్చారు.విశాఖపట్నంలో కొంతకాలం క్రితం మిస్టరీగా మారిన కంటైనర్ అంశంపై క్లారిటీ వచ్చింది. విశాఖ పోర్టులో డ్రగ్స్ ఆనవాళ్లు ఉన్నట్లు అనుమానాలు రాగా.. కంటైనర్‌లో అలాంటివేమీ లేవని సీబీఐ తేల్చింది. బ్రెజిల్ నుంచి ఆ కంటైనర్‌లో తెచ్చిన 25,000 టన్నుల డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ ఉన్నాయే అనుమానంతో అప్పట్లో సీబీఐ అధికారులు సీజ్ చేశారు. ఈ మేరకు శాంపిల్స్‌ను ఢిల్లీలోని ల్యాబ్‌కు పంపించగా.. వాటిలో డ్రగ్స్ అవశేషాలేమీ లేవని సీబీఐ అధికారులు తేల్చారు. ఈ మేరకు అధికారులు కోర్టుకు నివేదికను అందించారు.. దీంతో కంటైనర్ సంధ్యా ఆక్వాకు అప్పగించాలని కోర్టు ఆదేశాలిచ్చింది. గతనెల 27న పోర్టు అధికారులకు ఆదేశాలు కూడా అందాయి.ఏపీకి చెందిన సంధ్యా ఆక్వా ప్రతినిధులు బ్రెజిల్ నుంచి డ్రైడ్ ఈస్ట్ ఆర్డర్ పెట్టగా.. ఈ ఏడాది మార్చి 16న విశాఖపట్నం పోర్టుకు ఎస్ఈకేయూ-4375380 కంటైనర్‌లో వెయ్యి బ్యాగుల్లో పంపించారు. ఈ సరుకు విషయంలో ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారంతో ఢిల్లీ నుంచి వచ్చిన సీబీఐ అధికారులు అందులో తనిఖీ చేశారు. గుజరాత్ ల్యాబ్ నుంచి మార్చి 19న వచ్చిన నిపుణులు 49 నమూనాలు సేకరించారు.. వీటిలో 27 నమూనాల్లో డ్రగ్స్ అవశేషాలు గుర్తించారు. ఆ వెంటనే కేసు నమోదు చేసిన సీబీఐ, జడ్జి ఆధ్వర్యంలో మరో 100 నమూనాలు సేకరించారు. ఆ తర్వాత నమూనాలను సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తీసుకెళ్లారు. దాదాపు ఎనిమిది నెలల తర్వాత నివేదిక వచ్చింది.అయితే అప్పట్లో డ్రగ్స్ అవశేషాలు ఉన్నాయని గుర్తించగా.. ఇప్పుడు అవశేషాలు లేవని నివేదిక వచ్చింది. ఈ కంటైనర్ అంశంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీల మధ్య పొలిటికల్ వార్ నడిచింది. ఎన్నికల సమయం కావడంతో మరింత హీట్ పెంచింది. బ్రెజిల్ నుంచి డ్రైడ్ ఈస్ట్ ఆర్డర్ పెట్టిన సంస్థపై ఆరోపణలు రాగా.. నేతలకు వారితో లింక్ ఉందనే ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకున్నారు. ఇప్పుడు ఆ కంటైనర్‌లో వచ్చిన డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ అవశేషాలు లేవని తేలడంతో.. పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది చూడాలి.

# తెలుగు రాష్ట్రాలకు కేంద్రం గుడ్‌న్యూస్.. ఏపీలో 8 కేంద్రీయ, తెలంగాణలో 7 నవోదయ విద్యాలయాలు




అమరావతి : తెలుగు రాష్ట్రాలకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో 8 కేంద్రీయ విద్యాలయాలు, తెలంగాణలో 7 నవోదయ విద్యాలయాలు మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక దేశవ్యాప్తంగా కొత్తగా మరో 85 కేంద్రీయ విద్యాలయాలు, 28 నవోదయ విద్యాలయాలను ప్రారంభించేందుకు కేంద్రం నిర్ణయించింది. తాజాగా కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వీటితోపాటు మరిన్ని నిర్ణయాలకు కేంద్రమంత్రి వర్గం ఆమోద ముద్ర వేసింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నట్లు.. కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిన విషయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలోనే కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల మంజూరులో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట వేసింది. తెలంగాణలో 7 నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయనుండగా.. ఆంధ్రప్రదేశ్‌లో 8 కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి వివరించారు. అలాగే హర్యానాకు మెట్రో కనెక్టివిటీని అభివృద్ధి చేసేందుకు వీలుగా ఢిల్లీ మెట్రోలో 26.46 కిలోమీటర్ల మేర రిథాలా-కుండ్లీ కారిడార్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

**ఆంధ్రప్రదేశ్‌లో 8 కేంద్రీయ విద్యాలయాలు**

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది. అనకాపల్లి.. చిత్తూరులోని వలసపల్లె.. సత్యసాయి జిల్లాలోని పాలసముద్రం.. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తాళ్లపల్లె, రొంపిచర్ల.. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నందిగామ, నూజివీడు.. నంద్యాల జిల్లాలోని డోన్‌లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

**తెలంగాణలో 7 నవోదయ విద్యాలయాలు**

